ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024 | 5 | అనంతపురం

6న జెఎన్‌టియు 13వ స్నాతకోత్సవం

- 71 మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 86,142 మందికి డిగ్రీలు ప్రదానం
- ఆచార్య కె.బాలవీరారెడ్డికి గౌరవ డాక్టరేట్
- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి బొత్స సత్యనారాయణ, ఆచార్య వి.సత్యనారాయణ రాజు
- విలేకరులతో జెఎన్‌టియు విసి జి.రంగ జనార్ధన

విలేకరులతో మాట్లాడుతున్న విసి రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు 13వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 6వ తేదీ ఉదయం 11 గంటలకు ఎన్టీఆర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు వైస్‌ఛాన్సలర్ జి.రంగజనార్ధన తెలిపారు. గురువారం నాడు అనంత జెఎన్‌టియు మెకానికల్ సెమినార్ హాల్‌లో రిజిస్ట్రార్ సి.శశిధర్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ 13వ స్నాతకోత్సవానికి రాష్ట్ర గవర్నర్, ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, పోలవరం నిర్మాణ చీఫ్ కన్సల్టెంట్, అయోధ్య నిర్మాణ బోర్డు సభ్యుడు వి.సత్యనారాయణ రాజు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. స్నాతకోత్సవం సందర్భంగా విశ్వేశ్వరయ్య టెక్నాలజీ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య కె.బాలవీరారెడ్డికి గవర్నర్ చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ ఇవ్వనున్నట్లు చెప్పారు. 2021-22, 2022-23 విద్యాసంవత్సరాల్లో సాంకేతిక విద్యలో బీటెక్, బీఫార్మసీ పూర్తి చేసిన 68,963, ఎంటెక్ ఎం.ఫార్మసీ కోర్సులు పూర్తిచేసిన 16,914 కలిపి మొత్తం 86,142 మంది విద్యార్థులకు డిగ్రీలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 71 మంది విద్యార్థులకు బంగారు పతకాలను గవర్నర్ చేతుల మీదుగా అందించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే స్నాతకోత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గవర్నర్ రాక సందర్భంగా పటిష్ట బందోబస్తు చర్యలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో తీసుకున్నారన్నారు. 13వ స్నాతకోత్సవంను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ఎం.విజయకుమార్, పరీక్షల విభాగం డైరెక్టర్ ఈ.కేశవరెడ్డి, ఓటిపిఆర్ఐ డైరెక్టర్ దుర్గాప్రసాద్, అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ సురేష్ బాబు, ఆర్అండ్‌డి డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.వి.సత్యనారాయణ, వర్సిటీ పిఆర్ఒ డాక్టర్ ఎం.రామ్‌శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీల ప్రదానంపై విసి సమీక్ష

జెఎన్‌టియు స్నాతకోత్సవం సందర్భంగా విద్యార్థులకు అందించే డిగ్రీలు, బంగారు పతకాలు, పిహెచ్‌డిలపై వర్సిటీ పరీక్షల విభాగం అధికారులతో గురువారం నాడు విసి రంగజనార్ధన సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు పరీక్షల విభాగంలో స్నాతకోత్సవం ఏర్పాట్ల గురించి ఆయన పరీక్షలు విభాగం డైరెక్టర్ ఆచార్య ఈ.కేశవరెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య చంద్రశేఖర్ రెడ్డితో చర్చించారు. గౌరవ డాక్టరేట్ తయారుచేసిన విధానం, డిగ్రీ పట్టాలను పరిశీలించారు. గవర్నర్, ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్నాతకోత్సవంకు వస్తున్న సందర్భంగా ఎటువంటి లోటుపాట్లు జరగకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షల విభాగం డైరెక్టర్ కేశవరెడ్డి మాట్లాడుతూ 292 మంది విద్యార్థులకు పిహెచ్‌డి పట్టాలు, 71 మందికి బంగారు పతకాలు, 86,142 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు సిద్ధం చేశామన్నారు. ఈ సమావేశంలో పరీక్షల విభాగం అడిషనల్ కంట్రోలర్స్ జిఎస్ఎస్.రాజు, డాక్టర్ జె.శ్రీనివాసులు, వర్సిటీ పిఆర్ఒ డాక్టర్ ఎం.రామశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనకు పటిష్ట చర్యలు : ఎస్పీ

అనంతపురం క్రైం : రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. ఈనెల 6వ తేదీన గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎస్పీ బుక్కరాయసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాల, అనంతపురం జెఎన్‌టియు ఆడిటోరియంలో ఏర్పాట్లను పరిశీలించారు. చేపట్టాల్సిన బందోబస్తు చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎ.హనుమంతు, డీఎస్పీలు జి.ప్రసాదరెడ్డి, బివి.శివారెడ్డి, బుక్కరాయ సముద్రం సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకటేష్ నాయక్, బుక్కరాయసముద్రం రెవెన్యూ, జెఎన్‌టియు అధికారులు ఉన్నారు.

వైసిపి నేతల్లో గుబులు

- ఖరారు కాని వారు విజయవాడలో చక్కర్లు
- టిక్కెట్టు దక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు

వైసిపి నేతల్లో గుబులు నెలకొంది. మొన్నటి వరకు ధీమాగానున్న నేతలు కూడా ఇప్పుడు టిక్కెట్టు వస్తుందా రాదా అన్న ఆందోళనలోనున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పెద్దఎత్తున మార్పులు తీసుకురాబోతోందన్న ప్రచారం నడుస్తోంది. ఇందుకు అనుగుణంగా ఇప్పటికే కొన్ని మార్పులు చేపట్టింది. మిగిలిన నియోజక వర్గాల్లోనూ మార్పులతో జాబితాలను విడుదల చేయనుంది. దీంతో సమన్వయకర్తలను కొత్తగా నియమించని నియోజకవర్గాల నేతలు విజయవాడలో వైసిపి ముఖ్య నేతల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఏదో రకంగా ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి అధిష్టానం ఇటీవలే నియోజకవర్గాల సమన్వయకర్తల పేరుతో రెండో జాబితాను విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ స్థానాలకు కొత్త సమన్వయకర్తలను నియమించింది. ఇదివరకే హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్తను కొత్తగా నియమించారు. ఈ రకంగా మొత్తం నాలుగు అసెంబ్లీ, రెండు పార్లమెంట్ స్థానాలకు కొత్త సమన్వయకర్తలు వచ్చేశారు. ఇక మిగిలింది పది అసెంబ్లీ నియోజకవర్గాలు. ఇందులో ఎటువంటి మార్పులు ఉంటాయన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

విజయవాడలో మకాం..

టికెట్టుపై సందేహమున్న వైసిపి ముఖ్య నేతలు విజయవాడలోనే మకాం వేసి తిరిగి దక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేసుకునే పనిలోనున్నారు. టిక్కెట్టు లేదని తేలిపోయిన నేతలు కూడా మరో చోట అవకాశం ఏమైనా ఉందా అని వెతుక్కునే పనిలోపడ్డారు. హిందూపురం పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్‌కు అవకాశం లేదని తేలింది. బళ్లారికి చెందిన శాంతను ఆయన స్థానంలో తీసుకని వచ్చారు. అయితే తనకు అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఏదోక చోట అసెంబ్లీ టిక్కెట్టు ఇవ్వాలని ముఖ్య నేతలను మాధవ్ అడుగుతున్నట్టు ప్రచారం నడుస్తోంది. దీనిపై బాహాటంగా ఆయన ఎక్కడా స్పందించలేదు. ఇక రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి కూడా విజయవాడలోనే మకాం వేశారు. ఆయన్ను రాయదుర్గం నుంచి తప్పించి కళ్యాణదుర్గంకు పంపుతారని గతంలో ప్రచారం జరిగింది. ఇటీవల రెండవ జాబితా ప్రకటించిన సందర్భంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్యను కళ్యాణదుర్గం సమన్వయకర్తగా ప్రకటించారు. దీనికి తోడు రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అని కూడా ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే కాపు భవిష్యత్తు ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు ముఖ్య నేతల చుట్టూ కాపు తిరుగుతున్నారు. ఇక ఎస్సీ రిజర్వు స్థానాలైన శింగనమల, మడకశిర రెండు చోట్లా మార్పు ఉంటుందని ప్రచారం నడుస్తున్న నేపథ్యంలో ఆ నేతలు కూడా ఏదో రకంగా మూడో జాబితాలో చోటు దక్కించుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేపడుతున్నారు. పుట్టపర్తి పరిస్థితి ఇంచుమించు ఇదే రకంగా ఉంది. కొత్తగా నియోజకవర్గ సమన్వయకర్తల నియామకం జరిగిన నాలుగు నియోజకవర్గాలు కాకుండా తక్కిన అన్ని చోట్ల ఎటువంటి మార్పులుండనున్నాయన్న గుబులు మాత్రం అక్కడి నేతలందరిలోనూ నెలకొంది. పైకి తమ స్థానం పదిలమని చెబుతున్నప్పటికీ లోలోనమాత్రం ఆందోళన నెలకొంది. అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని భయపడుతున్నారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరం

సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి

అనంతలో రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ కళాశాలల క్రీడోత్సవాలు

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులు చదువుతో పాటూ క్రీడల్లోనూ రాణించి గుర్తింపు తెచ్చుకోవాలని రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 26వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ తలారి రంగయ్య, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ సి.నాగరాణి, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తదితరులు పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సి.జయచంద్ర రెడ్డి అధ్యక్షత నిర్వహించిన ఈకార్యక్రమంలో ఎంపీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ పాలిటెక్నిక్ గేమ్స్ జెండాను ఆవిష్కరించి క్రీడాకారులతో ప్రమాణం చేయించారు. క్రీడా జ్యోతిని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వెలిగించారు. ఈ సందర్భంగా సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ మాట్లాడుతూ సాంకేతిక విద్యతోపాటు క్రీడలు కూడా విద్యార్థులకు అత్యవసరమన్నారు. క్రీడల ప్రగతికి తోడ్పడుతాయన్నారు. ఎంపీ రంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రభుత్వ పాలిటెక్నిక్ అనంతపురంలో జరగడం అభినందనీయం అన్నారు. కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ క్రీడోత్సవాల్లో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ మానసిక సమస్యలు అదిగమించటానికి క్రీడలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆర్.ఆశాజ్యోతి, సర్పంచి జి.ఉదయ్ శంకర్, తిరుపతి సాంకేతిక విద్యాశాఖ ఆర్జేడీ ఎ.నిర్మల్ కుమార్ ప్రియ, కాకినాడ సాంకేతిక విద్యాశాఖ ఆర్జేడీ సత్యనారాయణ, సాంకేతిక విద్యాశాఖ సెక్రటరీ కెవి.రమణ బాబు, సాంకేతిక విద్యా శాఖ, పాలిటెక్నిక్ కళాశాల అధికారులు, సిబ్బంది, క్రీడా కారులు పాల్గొన్నారు.

వాలీబాల్ ఆడి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, కలెక్టర్ తదితరులు

పోటీల్లో పాల్గొననున్న 1400 మంది క్రీడాకారులు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో 26 జిల్లాల నుంచి 13 ప్రాంతీయ పోటీల నుంచి అర్హత సాధించిన 1400 క్రీడాకారులు పాల్గొననున్నారు. 13 క్రీడాంశాలు, 6 ఆటల పోటీలలో పాల్గొంటున్నారు. ఈ పోటీలు ఈనెల 6వ తేదీ వరకు జరగనున్నాయి.

బి.పప్పూరులో కరోనా కేసు

నార్పల : మండల పరిధిలోని బి.పప్పూరు గ్రామానికి చెందిన బ్రహ్మాచారికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు పప్పూరు వైద్యశాల సూపర్‌వైజర్ శ్రీరాములు, ఎంపిహెచ్‌ఒ మల్లికార్జున తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు బ్రహ్మాచారి అనారోగ్యంతో అనంతపురం సర్వజన వైద్యశాలకు వెళ్లగా అక్కడ వివిధ పరీక్షల్లో భాగంగా కరోనా పరీక్షలు నిర్వహించారు. దీంతో ఆయనకు కరోనా పాజిటివ్ వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం బ్రహ్మాచారి ఆరోగ్యంగా ఉన్నాడని, ఆయనతో పాటు భార్య కూడా ఆసుపత్రిలోనే ఉందన్నారు.

అనంతపురంలో జెసిబిని అడ్డుకుంటున్న కార్మికులు

అధికారుల 'చెత్త' నిర్ణయం..!

- ప్రయివేటు వ్యక్తుల ద్వారా పనులు చేయించే కుట్ర
- అడ్డుకుంటున్న మున్సిపల్ కార్మికులు
- తాడిపత్రిలో పోలీసుల కాళ్లుపట్టుకుని వేడుకున్న కార్మికులు
- అనంతలో పిఎబిఆర్ వద్ద నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్, తాడిపత్రి

న్యాయమైన సమస్యల పరిష్కారం, హామీల అమలు కోసం మున్సిపల్ కార్మికుల చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు అధికారులు 'చెత్త' నిర్ణయాలు తీసుకుంటున్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సిన అధికారులే కార్మికుల పొట్టేకొట్టేలా నిర్ణయాలు తీసుకుంటున్నారు. గత రెండు రోజులుగా పలు మున్సిపాల్టీల్లో ప్రయివేటు వ్యక్తులతో చెత్త తరలింపునకు యత్నిస్తున్నారు. అనంతపురం, తాడిపత్రి మున్సిపాల్టీల్లో గురువారం నాడు ప్రత్యామ్నాయం పేరుతో అధికారులు ఈ రకమైన చర్యలు చేపట్టారు. దీనిపై మున్సిపల్ కార్మికులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయివేటు వ్యక్తుల ద్వారా చేపట్టిన చెత్త తరలింపును అడ్డుకున్నారు. తాడిపత్రిలో పోలీసులు కార్మికులను బలవంతంగా అరెస్టులు చేశారు. ఈ సమయంలో కార్మికులు పోలీసుల కాళ్ల పట్టుకుని 'తమకు అన్యాయం చేయొద్దండి సారూ' అంటూ కన్నీటితో వేడుకున్నారు.

తాడిపత్రి మున్సిపాల్టీ పరిధిలోని ప్రధాన రహదారిపై ఉన్న చెత్తను తొలగించేందుకు అధికారులు గురువారం నాడు ప్రయివేటు వ్యక్తులను తీసుకుని వచ్చారు. వాహనాల్లో చెత్తను తరలించేందుకు చర్యలు మొదలు పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో అక్కడికి వెళ్లారు. చెత్త తరలింపు వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. 'తాము న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నాం... దానిని పట్టించుకోకుండా ఇలా ప్రయివేటు వ్యక్తులతో పనులు చేయించి మా పొట్టకొట్టొద్దు' అంటూ అధికారులను వేడుకున్నారు. మా కష్టాలను గుర్తించి సహకరించాలని కోరారు. కార్మికులు ఇంతలా ప్రాధేయపడినా అధికారులు వినలేదు. ఇదే సమయంలో ప్రయివేటు వ్యక్తులు చెత్త తరలింపునకు ఉపక్రమించడంతో కార్మికులపై దురుసుగా ప్రవర్తించారు. దీంతో ఒక్కసారిగా కార్మికులు ఆగ్రహావేశానికి లోనయ్యారు. చెత్తను తరలించేందుకు వీల్లేదంటూ అక్కడే బైటాయించారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

కాళ్లు పట్టుకున్నా.. కనికరించని పోలీసులు..!

తాడిపత్రి పట్టణంలో చెత్త తరలింపునకు వచ్చిన ప్రయివేటు వ్యక్తులు దూషించడంతో పాటు దాడికి యత్నించడంతో కార్మికులు ప్రతిఘటించారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. కార్మికులతో ఏమాత్రం మాట్లాడకుండా ఏకపక్షంగా అరెస్టులకు ఉపక్రమించారు. 'తమ గోడును వినండి సారూ'... అంటూ కార్మికులు పోలీసుల కాళ్ళ పట్టుకున్నా వారు కనికరించలేదు. బలవంతంగా కార్మికులను రోడ్డుపై ఈడ్చుకుంటూ వెళ్లి వాహనాల్లోకి విసిరేశారు. అక్కడి నుంచి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. తమకు అన్యాయం చేసే చర్యలను ప్రోత్సహించొద్దంటూ పోలీసు స్టేషన్ వద్ద కార్మికులు మరోసారి పోలీసుల కాళ్లపై పడి వేడుకున్నారు. అయినా పోలీసులు కనకరించలేదు.

అంగన్‌వాడీ, ప్రజాసంఘాల మద్దతు

మున్సిపల్ కార్మికులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడాన్ని అంగన్‌వాడీ, ప్రజాసంఘాల నాయకులు తీవ్ర స్థాయిలో ఖండించారు. పోలీసుల తీరును నిరసిస్తూ ప్రజాసంఘాలు, అంగన్వాడీ కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులతో కలిసి పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించారు. మహిళా కార్మికులపై దురుసుగా ప్రవర్తించిన ప్రయివేటు వ్యక్తులు నాగభూషణం, బాబులను అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు. పోలీసులు వాస్తవాలను గుర్తించి కార్మికులకు న్యాయం చేయాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీంతో పోలీసు ఉన్నతాధికారులతో కార్మికులతో మాట్లాడి వారిని శాంతిపజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కార్మికులకు వ్యతిరేకం కాదు అంటూనే మున్సిపల్ కార్మికుల ఉపాధి దెబ్బతీసేలా ప్రయివేటు వ్యక్తులతో పనులు చేయించడం దుర్మార్గం అన్నారు. ప్రభుత్వం న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తే కార్మికులే స్వచ్ఛందంగా సమ్మెను విరమిస్తారన్నారు. అలా కాకుండా సమ్మెను విచ్ఛన్నం చేసేలా చర్యలు తీసుకుంటే ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు.

అనంతలో చెత్త తరలింపు అడ్డగింత

కార్పొరేషన్ : అనంతపురం నగరంలోని కొత్తూరు 1వరోడ్డు ట్యాంకు వద్ద జెసిబితు, ట్రాక్టర్ల ద్వారా చెత్తను తరలిస్తుండగా విషయం తెలుసుకున్న మున్సిపల్ కార్మికులు అడ్డుకున్నారు. యంత్రాలతో చెత్త తరలిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి తిరుమలేష్ మాట్లాడుతూ రూ.లక్షలు వెచ్చించి అద్దెకు యంత్రాలు, ట్రాక్టర్లు తీసుకొచ్చి చెత్తను తరలించే బదులు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి నిధులు వెచ్చిస్తే బాగుండేది సూచించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ప్రజాధనం దుర్వినియోగం చేస్తామంటే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు 2వ పట్టణ కార్యదర్శి ముర్తుజా, గురురాజా, బత్తల ఆదినారాయణ, ఎం.ఆది, ముత్తు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫ్లై ఓవర్‌పై పోలీసుల రక్షణతో రోడ్లను శుభ్రం చేస్తుండగా సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు అడ్డుకున్నారు. ఇందులో భాగంగా పరకలను లాక్కొని నిరసన వ్యక్తం చేశారు. పాలకవర్గం, ఉన్నతాధికారులు కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నించటం సరైన పద్ధతి కాదన్నారు. ఇలాగే వ్యవహరిస్తే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం నాయకులు తిరుమలేశు, ఎర్రిస్వామి, సంజీవరాయుడు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

పీఏబీఆర్ డ్యామ్ వద్ద నిరసన

మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పిఎబిఆర్ తాగునీటి పథకం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, అన్‌స్కిల్డ్ వేతనాలతోపాటు, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈసమస్యలపై 10 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తునా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నేతలు కాంతమ్మ, సర్దానమ్మ, సుజాత, ఇంజనీరింగ్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

గుంతకల్లు : సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ అలసత్వాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడీలతోపాటు మున్సిపల్ పారిశుధ్య, ఇంజనీరింగ్ కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. ఇందులో భాగంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు కూడలి నుంచి ఎన్‌టిఆర్ కూడలి వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకులు కె.నరసయ్య, జగదీష్, సిఐటియు పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు రేష్మా, గంగ, నాగమణి, జూలీ, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : కళ్లకు నల్ల రిబ్బన్లు ధరించి మున్సిపల్ కార్మికులు గుత్తిలో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 10వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కార్మికులు వంటావార్పు చేశారు. సాయంత్రం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ భవనం వద్ద ఉన్న పంప్‌హౌస్‌ను మూసివేసి ధర్నా చేపట్టారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రామాంజినేయులు, కె.సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు కె.మహేష్, సహాయ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి బాలరంగన్న, నాయకులు బేడల నాగేంద్ర, ఈశ్వరయ్య, కె.ఆంజనేయులు, ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు ఎస్.రాజా, ఉపాధ్యక్షుడు ఎస్ఎ.మురళి, కార్యదర్శి రవిశంకర్, కోశాధికారి నక్కా శేఖర్, నాయకులు నరసింహా, రాజ్‌కుమార్, ఓబులేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నాయకున్ని అరెస్టు చేస్తున్న పోలీసులు

పోలీసుల కాళ్లుపట్టుకుని వేడుకుంటున్న కార్మికులు

బెదిరించడం కాదు.. సమస్యలు పరిష్కరించండి : రాంభూపాల్

అనంతపురం కలెక్టరేట్ : సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న కార్మికులను ప్రభుత్వం బెదిరించి లొంగదీసుకోవాలనే చర్యలను మాని వారి సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్ సూచించారు. గురువారం స్థానిక గణేనాయక్ భవన్‌లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం రాంభూపాల్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్మికులు 5వ తేదీ, సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు 6వ తేదీ నాటికి విధుల్లో చేరాలని, లేని పక్షంలో ఉద్యోగాల నుంచి తొలగిస్తామని అధికారుల చేత నోటీసులు ఇవ్వడం దుర్మార్గం అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో అత్యంత శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీలను రెచ్చగొట్టే విధంగా కొందరు మంత్రులు, ఎంఎల్ఎలు ప్రకటనలు చేయడం, జిల్లా కలెక్టర్ల ద్వారా బెదిరింపులు నోటీసులు ఇప్పించి సమ్మెను అణచివేయాలని చూడడాన్ని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. 16 రోజులుగా సమ్మెలో ఉన్న సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులనందరినీ తొలగిస్తామని జిల్లా అధికారులు ఇచ్చిన నోటీసులను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పట్ల అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కొందరు ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. తాడిపత్రిలో స్వయాన ఎమ్మెల్యేనే ప్రయివేటు వ్యక్తులతో పనులు చేయించేందుకు సిద్ధపడడం దుర్మార్గం అన్నారు. అనంతపురం కార్పొరేషన్‌లో కొందరు కార్పొరేటర్లు చెత్త తరలించే పేరుతో సమ్మెను కూడా సొమ్ము చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. న్యాయమైన డిమాండ్‌ల కోసం సమ్మె చేస్తున్న కార్మికులకు అండగా ప్రజలను సిపిఎం కూడగడుతుందన్నారు. 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజా సంఘాలు, సంస్థలు, వ్యక్తులతో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి ఎమ్మెల్యేలకు విజ్ఞాపన పత్రాలు అందించాలని, 9వ తేదీ నుంచి ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఓ.నల్లప్ప, ఎస్.నాగేంద్ర, వి.సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.నాగమణి, రామాంజనేయులు, రామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, క్రిష్ణమూర్తి, తరిమెల నాగరాజు, భాస్కర్, అచ్యుత్, వెంకటనారాయణ, నిర్మల, ముస్కిన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి.రాంభూపాల్

7న జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

అనంతపురం కలెక్టరేట్ : జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7న ఉరవకొండలో జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించనున్నట్లు జెవివి జిల్లా కార్యదర్శి కెంచె లక్ష్మీనారాయణ, ఉరవకొండ జెవివి మండల కన్వీనర్ జి.వెంకట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతోపాటు సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 7న ఆదివారం ఉరవకొండలోని శ్రీశ్రీ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ, జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల తనిఖీ

పామిడి : మండలంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆంధ్ర సామాజిక తనిఖీ జవాబుదారీతనం, పారదర్శక సంస్థ ప్రతినిధులు కె.నాగరాజు, ఎం.నరేంద్ర గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనం, ప్రయోగశాల, గ్రంథాలయం, మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం ప్రత్యేక అవసరాల పిల్లలతో ముఖాముఖి నిర్వహించి డిజిటల్ విద్యా విధానంపై ఆరాతీశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.82/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri Mohammed Ziaul Haq
2) Sri K.H. Savitha
.... **Respondents**
Notice to R1
1. Sri Mohammed Ziaul Haq S/o. Mohammed Anwar ul Haq aged 31years, Muslim, Anwar Zerox Center. D.No. MIG-309, A.P.H.B Colony, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో R1రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 29-01-2024 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.58/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri S. Ismail
2) Sri Shaik Fakruddin
.... **Respondents**
Notice to R1
1. Sri S. Ismail S/o. S. Khaja Husen aged 32years, Muslim, Guntur Shelfs Business, D.No. R/o 19-2-674, Rani Nagar, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో R1 రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 29-01-2024 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.77/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri Mitaigari Muskinvali
2) Sri S. Khajavali
.... **Respondents**
Notice to R1
1. Sri Mitaigari Muskinvali S/o. M. Rahamtulla, aged 55years, Muslim, Prop. of EXIDE Car Show room, D.No. R/o 19-2-99, Rani Nagar, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో R1 రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 29-01-2024 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.81/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri Shek Ameena
2) Sri S. Mahaboob Basha
.... **Respondents**
Notice to R1
1. Sri Shek Ameena W/o. S. Mahaboob Basha, aged 42years, Muslim, Tiffin Center, D.No. 19-5-120, SKD Nagar, Ananthapuramu Town.
పై నెంబరు కేసులో R1 రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 29-01-2024 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

Before the Hon'ble Permanent Lok Adalat for Public Utility Services, ANANTHAPURAMU, AP.
Permanent Lokadalat Case No.64/ 2023
Between:
The Ananthapuram Co-operative Urban Bank Ltd. Rep.by Chief Executive Officer, D.No.10-446, Subhash Road Ananthapuram Town- 515001. (A.P) ...**Applicant**
And
1) Sri Shaik Mahaboob Peera
2) Sri Shaik Fakruddin
.... **Respondents**
Notice to R1
1. Sri Shaik Mahaboob Peera S/o Shaik Nabisab, aged 54years, Muslim, Luggage Auto Driver, R/o D.No. 19-2-591, Rajamma Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో R1 రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తం 29-01-2024 తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను.
(కోర్టు ఉత్తర్వుల మేరకు)
బి.సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది, అనంతపురము. సెల్: 98496 65596

ముఖ్యమంత్రివి 'సోది' కబుర్లు

సోది చెబుతూ అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించమంటే సిఎం జగన్ 'సోది' కబుర్లు చెబుతున్నారని అంగన్వాడీలు వాపోయారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మెలో అంగన్‌వాడీ కార్మికుల యూనియన్ నగర అధ్యక్షురాలు జయ భారతి సోదెక్క వేషధారణతో కార్మికులకు సోది చెబుతూ నిరసన తెలిపారు. దీంతో అంగన్‌వాడీలు ఒక్కొక్కరుగా 'అక్క ప్రభుత్వం మనకు న్యాయం చేస్తుందా.. చేయదా..సోది చెప్పు' అంటూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నగర కార్యదర్శి జమున, సిఐటియు నగర కార్యదర్శి ముత్యాలు, బుక్కరాయసముద్రం సిఐటియు నాయకులు నాగేంద్ర, అంగన్‌వాడీ కార్మికుల యూనియన్ నాయకులు కాత్యాయని, విమల, సుజాత, రత్నమ్మ, వెంకటలక్ష్మి, సుభాషిని, గీత, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటన సందర్భంగా శిబిరానికి బ్యారికేడ్లు

ఈనెల6వతేదీన గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీల ఏర్పాటు చేసిన సమ్మె శిబిరానికి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఆరోజు గవర్నర్ జెఎన్‌టియు నుంచి కలెక్టరేట్ మీదుగా బుక్కరాయసముద్రానికి రోడ్డు మార్గాన వెళ్లనున్నారు. ఈక్రమంలో ముందస్తు జాగ్రత్త చర్యగా శిబిరం చుట్టూ ఇనుప బ్యారికేడ్‌లు ఏర్పాటు చేశారు. అలాగే బుక్కరాయసముద్రం మండలంలో జాతకాలు చెప్పించుకుంటూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. నూతన సంవత్సరంలోనైనా తమ జాతకం మారేనా అంటూ గద్దె చెప్పించుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉరవకొండతోపాటు విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లో అంగన్వాడీల సమ్మె గురువారం కూడా కొనసాగింది. సమ్మెకు సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, విరుపాక్షి, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల నాయకురాళ్లు విజయ, అరుణకాంతమ్మ, దుర్గాదేవి, ధనలక్ష్మి, విజయ, శ్వేతారాగు, సరోజమ్మ, జ్యోతి, రామాంజనమ్మ, స్వర్ణలత, హేమలత, దేవి, లక్ష్మీదేవి, శశికళ, నాగమణి, శివశ్రీ, సువర్ణమ్మ, కృష్ణవేణి, మంజుల పాల్గొన్నారు. పామిడి మండల కేంద్రంలో అంగన్వాడీల నిరసనలు కొనసాగాయి. ఇందులో భాగంగా సిఎం జగన్, మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఉషశ్రీచరణ్, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాస్కులు ధరించిన వారికి వినతిపత్రాలు సమర్పించి నిరసన తెలిపారు. వీరికి రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు అనిమిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, టిడిపి సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు నారాయణమ్మ, అనిత, రామాంజనమ్మ, రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జిల్లా అధ్యక్షుడు సూరి, అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు జయలలిత, శశికళ, అనసలక్ష్మి, రమాదేవి, నాయకులు జి.వెంకటచౌదరి, టి.పెద్దయ్య, బి.భాస్కర్, నాగభూషణ్, తదితరులు పాల్గొన్నారు. గుమ్మఘట్ట మండలంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం కూడా కొనసాగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు మేరీ, నాయకురాళ్లు రాధిక, చంద్రకళ, రుద్రమ్మ, నెహ్రూన్, మల్లమ్మ, అంగనవాడీలు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు. గుత్తి అంగన్వాడీల చేపట్టిన సమ్మె గురువారం కూడా కొనసాగింది. వీరి సమ్మెకు సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సెక్టార్ నాయకురాళ్లు పార్వతి,శారద, కళ్యాణి, బావమ్మ, శోభ, గంగ తదితరులు పాల్గొన్నారు.

సోది చెప్పించుకుంటూ నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు

గవర్నర్ పర్యటన సందర్భంగా కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ శిబిరానికి ఏర్పాటు చేసిన బారీకేడ్లు

నేరాలు ఘోరాలు

కీచక ఉపాధ్యాయుడి అరెస్టు

గుత్తి : ప్రేమ పేరు చెప్పి మైనర్ బాలికతో శారీరక అవసరాలు తీర్చుకున్న ఓ కీచక అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుడిని గురువారం గుత్తి పోలీసులు అరెస్టు చేశారు. ఈమేరకు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుంతకల్లు డీఎస్పీ నరసింగప్ప ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఇటీవల ఓ మైనర్ అదృశ్యంపై తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామానికి చెందిన పల్లపోతుల అనిల్‌కుమార్‌రెడ్డి గుత్తి మండలంలోని తొండపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవుట్ సోర్సింగ్ కింద యోగా ఉపాధ్యాయునిగా పని చేస్తున్నాడు. ఈనేపథ్యంలో పాఠశాలలో చదివే ఓ బాలికను ప్రేమపేరుతో మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని తీసుకెళ్లి అహోబిలంలో వారం రోజులపాటు ఉంచుకుని లైంగిక దాడికి పాల్పడటంతోపాటు బాలిక వద్ద ఉన్న బంగారు నగలు తీసుకున్నాడు. అనంతరం బంగారు, ప్రేమ, శారీరక కలయిక గురించి చెప్పరాదని బాలికను బెదిరించాడు. ఈనేపథ్యంలో గుత్తి ఎస్ఐ బి.నబిరసూల్ తన సిబ్బందితో బృందంగా ఏర్పడి నిందితున్ని గుత్తిలోని బజాజ్ షోరూం వద్ద అరెస్టు చేసి ఆరాతీయగా పలు విషయాలు బయపడ్డాయని తెలిపారు. నిందితుడి నుంచి ఓ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడి అరెస్టులో ప్రతిభ చూపిన ఎస్ఐతోపాటు కానిస్టేబుల్ కె.భాస్కర్‌నాయుడును ఎస్పీ అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, నాగరాజు, అరుణ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని భిక్షాటన

భిక్షాటన చేస్తున్న టిఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఉరవకొండ : జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం స్థానిక టిడిపి కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ అర్ధనగ్న ప్రదర్శనగా భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి, యువజన, నిరుద్యోగ నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్ అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తి కావస్తున్నా నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించి ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి ఐదేళ్లు అవుతున్నా ఒక్క జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన పాపానపోలేదన్నారు. దీంతో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు లేక అనేక మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ప్యారం భరత్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కుమార్‌స్వామి, సుధాకర్, సింగమనేని ప్రశాంత్, మనోజ్‌కుమార్, తెలుగు యువత జిల్లా కార్యదర్శి ఉండబండ వన్నూరుస్వామి, నాయకులు మనీ చౌదరి, పెద్దన్న, విజయ్‌చంద్ర, హరి బెస్త, హరి పల్లా, నూర్, భీమేష్, ధనరాజు, ఎర్రిస్వామి, నరేష్, రమేష్, చిన్నబాబు, మోహన్, లక్ష్మీనారాయణ, విద్యార్థి, యువజన, నిరుద్యోగులు పాల్గొన్నారు.

అనంత బాలోత్సవాన్ని జయప్రదం చేద్దాం

బాలోత్సవ కమిటీ ఛైర్మన్ షమీమ్ షఫీవుల్లా

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంత బాలోత్సవ కమిటీ ఆధ్వర్యంలో వచ్చేనెల 5, 6, 7వ తేదీల్లో ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించనున్న అనంత బాలోత్సవం-2024ను జయప్రదం చేద్దామని అనంత బాలోత్సవ కమిటీ ఛైర్మన్ ఎస్.షమీమ్ షఫీవుల్లా పిలుపునిచ్చారు. గురువారం క్రిసెంట్ పాఠశాలలో అనంత బాలోత్సవం-4 కమిటీ సభ్యులతో కలిసి బాలోత్సవ ం బుక్‌లెట్స్, అప్లికేషన్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంత బాలోత్సవం-4 పిల్లల పండుగ అన్నారు. పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి అనంత బాలోత్సవం చక్కటి వేదిక అన్నారు. మూడు పర్యాయాలు ఎంతో విజయవంతంగా నిర్వహించామని, జిల్లా అధికారులు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు ఎంతో సహకరించి విజయవంతానికి సహకరించారని తెలిపారు. ప్రస్తుతం కూడా అంతకంటే రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలకు ఏ ఏరోజు ఏఏ కార్యక్రమాల్లో పాల్గొంటారో ముందస్తుగానే విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అకాడమిక్, కల్చరల్ ఈవెంట్స్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంత బాలోత్సవ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి వి.సావిత్రి, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకురాలు పల్లవి, బాలోత్సవం కమిటీ కోశాధికారి ఎస్.మహ్మద్ జిలాన్, సభ్యులు రాజేశ్వరి, రామాంజినమ్మ, శ్యామల, రియాజుద్దీన్, భీమేష్,, సోము, తదితరులు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం

కెవికె ప్రోగ్రాం డైరెక్టర్ ఎస్ఎన్ మల్లేశ్వరి

పెరటి కోళ్లను అందజేస్తున్న కెవికె అధికారులు

బుక్కరాయసముద్రం : పెరటి కోళ్ల పెంపకంతో రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం డైరెక్టర్ మల్లేశ్వరి సూచించారు. గురువారం మండలంలోని రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో దత్తత గ్రామాలైన సిద్ధరాచర్ల, గొల్లపల్లి, సోధనపల్లి, ఈస్ట్ నరసాపురం, పోతురాజుకాలవ రైతులకు పెరటి కోళ్ల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలైన పెరటి కోళ్ల పెంపకం, డైరీ యూనిట్ వంటివి ఏర్పాటు చేసుకుంటే అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. ముఖ్యంగా పెరటి కోళ్ల పెంపకంలో అదిక ఆదాయం గడించవచ్చన్నారు. డాక్టర్ కె.మాధవి కోళ్ల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతోపాటు సలహాలు, సూచనలు ఇచ్చారు. కోళ్ల పెంపకంలో ముఖ్యంగా కొక్కెర తెగుళ్లు, నులి పురుగుల సమస్య, ఖనిజ లవణాల లోపాల నుంచి కాపాడుకుంటే అదిక ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు మిస్సెస్ బి.చందన, యుంగ్ ప్రొఫెసర్లు ప్రభు, మిత్రా రెడ్డి, 25 మంది రైతులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలేకు నివాళి

గుంతకల్లు : బడుగు బలహీవర్గాలకు చదువులు నేర్పిన చదువుల సరస్వతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని సిఐటియు కాలనీలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ అధ్యక్షురాలు బి.జ్యోతి మాట్లాడుతూ ఆనాటి కాలంలో చదువుకు దూరమవుతున్న బడుగు, బలహీన వర్గాల మహిళలకు విద్యను అందించడంలో సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారన్నారు. ఆమె స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగుదాంని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు శాంతమ్మ, రజినీ, లావణ్య, జ్యోతి, భానుకాలనీ నాయకులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

అనంతపురం : అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి మునిరామయ్య ఆదేశాల మేరకు గురువారం నగరంలోని తపోవనం సర్కిల్‌లో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న అశోక్‌లేలాండ్ వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు బియ్యాన్ని తరలి స్తున్న కె.రాఘవేంద్ర, నరేష్, అంకన్నగారి మహేష్, బోయ సతీష్‌ను అరెస్టు చేసి నట్లు అధికారులు తెలిపారు.ఈ దాడుల్లో సిఎస్‌డిటి బి.మహబూబ్‌బాషా, అధికారులు జయపాల్‌రెడ్డి, టి.కుళ్లాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : గుంతకల్లులో వ్యవసాయ విజిలెన్స్ అధికారులు చంగల్ రాయుడు, వ్యవసాయ అధికారిణి కె.స్వాతి గురువారం తనిఖీలు చేపట్టారు.

భాస్కర్ ఫర్టిలైజర్స్‌లో తనిఖీ

శింగనమల : మండలంలోని లోలూరు క్రాస్ వద్ద ఉన్న భాస్కర్ ఫెర్టిలైజర్స్‌ను అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు రవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎరువుల తయారీ, మార్కెటింగ్ లైసెన్సులు, ల్యాబొరేటరీ, స్టాక్ రిజిస్టర్లతోపాటు గోడౌన్‌ను తనిఖీ చేశారు. అనంతరం తయారు చేసే ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉరవకొండ : విడపనకల్ మండలంలోని ఎరువులు దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా తాడిపత్రి ఎడిఎ చంగల్‌రాయుడు, మండల వ్యవసాయ అధికారి పెన్నయ్యతో జైకిసాన్, జువారి ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువులు, స్టాక్ రిజిస్టర్లు, గోడౌన్‌లోని ఎరువులు, సూక్ష్మ పోషకాలు 112 కిలోలు, రూ.6,1860 విలువజేసే అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణాల యజమానులు ప్రభాకర్‌రెడ్డి, ప్రకాష్, మనోహర్, గ్రోమోర్ సేల్స్ అధికారి నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

భారత్ ఆర్ట్, క్రాఫ్ట్ ఎక్స్‌పోకు విశేష ఆదరణ

ఒకేచోట50వేల వెరైటీలు : నిర్వాహకులు ఫక్రుద్దీన్

ప్రజాశక్తి అనంతపురం

భారత్ ఆర్ట్, క్రాఫ్ట్ ఎక్స్‌పో, (ఇన్‌సెట్‌లో) నిర్వాహకులు ఫక్రుద్దీన్

నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 50వేలకుపైగా హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్ ఎక్స్‌పో భారత్ ఎగ్జిబిషన్ కం సేల్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. ఈ సందర్భంగా నిర్వాహకులు ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన భారత్ ఆర్ట్, క్రాఫ్ట్ ఎక్స్‌పో ఎగ్జిబిషన్‌ను అనంత ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. ముఖ్యంగా నూతన సంవత్సరం, సంక్రాంతి నేపథ్యంలో ఎగ్జిబిషన్‌లో సూరత్ వారి క్లియరెన్స్ సేల్స్ మూడు చీరలు రూ.499కు అందిస్తున్నట్లు తెలిపారు. రోజూ ఉదయం 10.30 నుంచి రాత్రి 9:30 గంటల వరకూ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ప్రతి డెబిట్ క్రెడిట్ కార్డు కొనుగోలుపై 10 శాతం అదనపు డిస్కౌంట్ అందిస్తున్నట్లు చెప్పారు. ఎగ్జిబిషన్‌లో విశిష్టమైన కలెక్షన్స్, జ్యువెలరీ రాజస్థానీ చెప్పులు, బనారస్ చీరలు, పెయింటింగ్స్, బాందినీ చీరలు, లక్నో ఎంబ్రాయిడరీ, కుర్తాలు, కార్పెట్లు, ముత్యాలు, వెస్ట్ బెంగాల్ కంతా చీరలు, బెడ్‌షీట్స్, కాశ్మీర్ డ్రెస్ మెటీరియల్, బాగల్, డ్రెస్ మెటీరియల్, రాజస్థానీ గాజులు, ఎర్రకోట ఉడెన్, ఫర్నిచర్ వంటి వెరైటీలు ఒకే ప్రదేశంలో దేశంలోని చేనేత హస్త కళాకారుల తయారు చేసినవి ప్రదర్శనతోపాటు అమ్మకానికి ఉంచినట్లు తెలిపారు. జనవరి 28వ తేదీ వరకూ భారత్ ఎగ్జిబిషన్‌ను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చిన్నారులకు వైద్యపరీక్షలు

అనంతపురం : రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త్వరిత చికిత్స కేంద్రంలో చిన్నారులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆసుత్రి సహకారంతో బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండక పుట్టిన పిల్లలు, గుండె లోపం, రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించికంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించారు. 20 మంది పిల్లలను పరీక్షించగా 12 మందికి సమస్య ఉన్నట్టు గుర్తించారు. వీరిని రెండు వారాల తర్వాత పరీక్షించి రెటీనా మెచ్యూరిటీ పొందకపోతే ఉచితంగా చికిత్స చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణురాలు శ్రీవిద్య, కంటి పరీక్ష నిపుణురాలు జ్ఞానప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్‌నర్స్ మౌనిక, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకర్ ప్రారంభం

అనంతపురం : నగర ప్రజల సౌకర్యార్థం జనసేన నాయకులు తాతయ్య ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి ట్యాంకర్‌ను జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ప్రారంభించారు. ముందుగా అశోక్‌నగర్‌లోని హరిహరదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జెండా ఊపి ట్యాంకర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్, మెగాస్టార్ చిరంజీవి సీనియర్ అభిమానులు కాయగూరల లక్ష్మీప్రసాద్, పెద్దలు పేరూరు శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి చక్రపాణి, నాయకులు పొదిలి బాబురావు, మురళీకృష్ణ, అంకే ఈశ్వరయ్య, రాపా ధనుంజయ్, కిరణ్‌కుమార్, జయమ్మ, అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, మేదర వెంకటేష్, రొళ్ల భాస్కర్, వెంకటనారాయణ, హుస్సేన్, దరాజ్ బాషా, లాల్‌స్వామి, కుమ్మర మురళి, అంజి, సంపత్, ఆకుల అశోక్, ఆకుల ప్రసాద్, రమణ, సంతోష్, మధు, చిన్న, వీరమహిళలు అనసూయ, అంజలి, అరుణ, వర్షిత, తదితరులు పాల్గొన్నారు.

10న రాయలసీమ సింహగర్జన

ఉరవకొండ : ఈనెల 10న జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న రాయలసీమ సింహగర్జన సభను విజయవంతం చేయాలని భారతీయ చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ సారధి పవన్ పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం పట్టణంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.

7న సామాజిక సాధికార బస్సుయాత్ర

ఉరవకొండ : నియోజకవర్గంలో ఈనెల 7న నిర్వహించే సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని వైసిపి బిసి విభాగం జిల్లా అధ్యక్షులు సిపి వీరన్న పిలుపునిచ్చారు. గురువారం విడపనకల్లు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సుయాత్రకు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరాం, విడదల రజినీ, సినీ నటుడు అలీ, ఎంపీలు నందిగామ సురేష్, తలారి రంగయ్య తదితరులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంధులు మనోధైర్యంతో ముందుకు సాగాలి

మేయర్ మహమ్మద్ వసీం

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కేక్ కోస్తున్న అంధులు, మేయర్ మహమ్మద్ వసీం

అంధులు మనోధైర్యంతో ముందుకు సాగాలని మేయర్ మహమ్మద్ వసీం పిలుపునిచ్చారు. లూయిా బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంధుల మధ్య కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అంధుల ఆరాధ్య దైవం, గురువుగా లూయిా బ్రెయిలీ గుర్తింపు పొందారన్నారు. అంతేగాకుండా అంధులకు లిపి కనుగొని వారి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి బ్రెయిలీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రసూల్, కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, ఇషాక్, వైసిపి నాయకులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : లూయిా బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామ్‌కుమార్ అధ్యక్షతన కేక్ కోసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా బ్రెయిలీ అంధులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంతపురం : లూయిాబ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని సాయి ట్రస్టు ఆధ్వర్యంలో నేషనల్ ఫెడరేషన్ అఫ్ బ్లైండ్ వారి సహకరంతో గురువారం నగరంలోని అశోక్‌నగర్‌లో ఉన్న యాపిల్ ఫంక్షన్ హాల్‌లో 59 మంది అంధులకు చేతికర్రలు పంపిణీ చేశారు. చేతికర్రలకు విశ్రాంత అధ్యాపకులు సురేష్‌నారాయణ, సతీమణి వరలక్ష్మి ఆర్థికసాయం చేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్టు సభ్యులు నారాయణనాయక్, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

తాడిపత్రి రూరల్ : తెలుగుదేశం పార్టీ ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జెసి అస్మిత్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అయ్యవారిపల్లి, తండాల్లో 'బాబుతోనే షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారన్నారు. రానున్నది చంద్రబాబు ప్రభుత్వమే అని, ఆయనతోనే మనకు భరోసా సాధ్యమన్నారు. అనంతరం అయ్యవారిపల్లిలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండలంలోని కడవకళ్లు పంచాయతీలో గురువారం 'బాబు-షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ, టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, మండల మాజీ కన్వీనర్ శివశంకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, గోవర్ధన్‌రాజు, సోము, పెద్దయ్య, ఆదినారాయణరెడ్డి, రామాంజనేయులు, భాస్కర్‌నాయుడు, గంగయ్య, నరసింహా, జీవన్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పింఛన్ల పంపిణీలో నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

పింఛన్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను కొనసాగించిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అయితే ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో మాయ మాటలు చెప్పి ఎన్నికలకు వస్తున్న చంద్రబాబును నమ్మరాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, వైస్‌ఛైర్ పర్సన్లు బి.పద్మలత,బి. వరలక్ష్మి, ఎంపిపి జి.విశాలాక్షి, వైసిపి యువ నేత మంజునాథరెడ్డి, మండల ఇన్‌ఛార్జి బి.శ్రీనివాసరెడ్డి, పట్టణ, మండల కన్వీనర్లు డి.హుస్సేన్‌పీరా, జి.గోవర్ధన్‌రెడ్డి, జిల్లా నాయకులు కె.మధుసూదన్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, బి.రాజ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎన్ ఫారూఖ్, వి.వరద, నరేష్, రమణ, నాయకులు ఎం.రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి అధ్యక్షతన పెంచిన పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శింగనమల మార్కెట్ యార్డు ఛైర్మన్ భూమిరెడ్డి గారి సునీత, పుట్లూరు సర్పంచి ఓబులేసు, అధికారులు, పింఛనుదారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-గార్లదిన్నె

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ సాగర్

వాహనదారులు తప్పని సరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్ఐ సాగర్ సూచించారు. గురువారం మండల పరిధిలోని కల్లూరు ఆర్ఎస్‌లో ఆర్‌డిటి సంస్థ ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సహకారంతో రోడ్డు భద్రపై సాంస్కృతిక కార్యక్రమం నిర్వహంచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ, మద్యం తాగి వాహనం నడపరాదని, అధిక వేగంతో వెళ్లరాదని, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రమాదం జరిగిన తర్వాత తల్లిదండ్రులు, భార్యా,పిల్లలకు కలిగే బాధలను సాంస్కృతిక కార్యక్రమం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు పాల్గొన్నారు.

7న ఉచిత గుండె వైద్యశిబిరం

ఉరవకొండ : పట్టణంలోని ఎస్‌కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈనెల 7న మార్క్ ఆసుపత్రి సౌజన్యంతో ఆత్మీయ ట్రస్ట్ ధర్మవరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈమేరకు గురువారం ఇందుకు సంబంధించిన పోస్టర్లను అర్బన్ సిఐ తిమ్మయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రామప్పచౌదరి, సంజీవకుమార్, శేఖర్, మండల నాయకులు జయరాములు, శ్రీనివాసులు, ఉమాపతి, రఘు, ఇస్లాంబాషా, నాగరాజు, బండయ్య, తదితరులు పాల్గొన్నారు.